---

పల్లవి: నీతోనే నువ్వు సరదాగా లేనేలేవు నలుగురిలో నవ్వుల్నేం చూస్తావు
నువ్వేంటో అర్థంకావు వేరేగా ఉంటావు నీమనసెందుకు నీలోనే దాస్తావు

ఎందుకోసమో ఈఆరాటం ఎంచి చూసుకో అన్నది లోకం,
ఒక్కసారి నువ్వు ఆలోచించు నీకోసం ముందు వెనకాలే చూడని మార్గం
మరిచిపోయె నాలౌక్యం కొంచం పట్టు విడుపుగా సర్దుకుపోని నీనైజం ||పల్లవి||

ఏదేదో అనుకుంటావు ఇంకేదో చేస్తుంటావు చిక్కుల్లో పడతావు
చిత్రంగా ఏనేరం చెయ్యని నువ్వు బంధీగా మిగిలావు ఎంతో అలజడి మోసావు
మౌనంగా అద్దంలో నీరూపు నీకు చూపేవారు నీదారి లోగిలి కదిలారు
నీడైనా నీవెంట లేనంది ఈనాడు నీదే తప్పని నిందలు వేసి కాలమెంత మారిపోయెరా
పైపై నవ్వుల లోకం పైసాకే విలువిచ్చిందా, కన్నీరంటిన స్వప్నం చెరిగిందా
ఒంటరి తనమే నిన్ను వడగాల్లై తాకిందా, సత్యం తెలిసి కనువిప్పే కలిగిందా

చేదెంత చేదైనా గాని మందే అనుకో, మంచేగా చేసింది నీకధకు
ఏబాధ లేనోడు భూమ్మీద లేనోడే మనిషై పుడితే దేవుడికైనా కంటనీరు ఖాయమేను
రాజానేదో నేస్తం జరిగాకే తప్పులు చూస్తాం, నిన్నటి లెక్కను నేడే సరిచేద్దాం
నడిరాత్తిరి నిశబ్దంలో నిజమేంటో కనుగొందాం మలి పొద్దుల్లో మెలకువగా అడుగేద్దాం
ఎల్లకాలమీ అల్లరికాలం ఒక్కతీరుగా ఉండదు నేస్తం మంచి చెడ్డలు బొమ్మబొరుసే అనుకుందాం
పల్లమేమిటో చూసిన ప్రాణం లెక్కచేయదదే ఎంతటి కష్టం నేల తాకిన బంతై మళ్ళీ పైకొద్దాం..



Contributed ByRanjith Koduru